# పది పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ శ్రీదేవి



**నాంపల్లి,మార్చి,22(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పది పరీక్ష కేంద్రాన్ని చండూర్ ఆర్డీవో శ్రీదేవి అకస్మికంగా తనిఖీ చేసి, పరీక్షల పనితీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జరగబోయే మిగతా పరీక్షలు సజావుగా నిర్వహించాలని పలు సూచనలు చేశారు. అలాగే శనివారం హైస్కూల్ సెంటర్లో జరుగుతున్న హిందీ పరీక్షకు 180 మంది విద్యార్థులకు గాను 179 మంది హాజరు కాగా,01 గైర్హజరయ్యారు. ఆదర్శ పాఠశాల సెంటర్లో 165 మంది విద్యార్థులు గాను 165 మంది (99.09)శాతం హాజరైనట్లు, హిందీ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాధికారి కే.మల్లికార్జున రావు వెల్లడించారు. వారి వెంట నాంపల్లి తహశీల్దార్ గూగులోత్ దేవా సింగ్, ఆయా సెంటర్ల చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు ఉన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం 23 మార్చి 2025 www.prajajyothinews.com పేజీలు :10


## ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులు

# ప్రత్యేక శ్రద్ధ వహించాలి



- వచ్చిన దరఖాస్తులు తిరిగి రాకుండా సమస్యను పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- వయోవృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులు, ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు
- దివ్యాంగులు తప్పనిసరిగా ప్రతినెలా పించన్ తీసుకోవాలి

వివరాలు 4లో..

నల్గొండ మార్చి 22(ప్రజాజ్యోతి ప్రతినిధి): వయోవృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులు, ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన వయో వృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో ఆమె (74) మంది దివ్యాంగుల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. ఈ దరఖాస్తులలో గతంలో జారీచేసిన సదరం సర్టిఫికెట్లను ప్రీ అసెస్మెంట్ చేయించాలని, పెన్షన్లు మంజూరు చేయాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని దివ్యాంగులు దరఖాస్తులు చేసుకోగా, వయోవృద్ధులు తమ పిల్లల నుండి పోషణ భత్యం ఇప్పించాలని,

## చిట్యాల మండలంలో

# బర్డ్ ఫ్లూ కేసులు

- రెండు లక్షల కోళ్ళని చంపి పూడ్చిన అధికారులు



వివరాలు 6లో..

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు

# ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

- దారి పొడుగునా డీజే మోతలు, బాణాసంచా, ఆటపాటలతో హోరెత్తించిన కాంగ్రెస్ కార్యకర్తలు
- ర్యాలీలో పాల్గొన్న పెద్దలు జానారెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్ లు
- సమిష్టిగా కృషిచేసి మిర్యాలగూడ ని అభివృద్ధి చేస్తాం - ఎమ్మెల్సీ శంకర్ నాయక్



వివరాలు 8లో..

## ఘనంగా శాలివాహన చక్రవర్తి శాతవాహన జయంతి



**మిర్యాలగూడ, మార్చి 22,( ప్రజాజ్యోతి ):**మిర్యాలగూడ పట్టణంలో శనివారం స్థానిక ఎన్నెస్పీ క్యాంపు నందు కుమ్మరి శాలివాహన చక్రవర్తి శాతవాహన జయంతి సందర్భంగా కుమ్మరి సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు మల్లికంటి వెంకటయ్య ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుమ్మరి సంఘం నాయకులు చలికంటి యాదగిరి మాట్లాడుతూ ప్రథమాంధ్ర పరిపాలకుడు శాలివాహన చక్రవర్తి, శాతవాహన వంశానికి మూలపురుషుడు శాతవాహనుడని అన్నారు ఇతను మౌర్యసామ్రాజంలో సామంత రాజుగా ఉండి, మౌర్య సామ్రాజ్యం పతనానంతరం స్వాతంత్ర్య రాజుగా ప్రకటించుకొని శాతావాతన వంశానికి ఆధ్యుడైనాడన్నారు . ఈ కార్యక్రమంలో మల్లికంటి అంజయ్య, రాంబాబు, వెంకటేష్, పెద్దమామ్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన నాంపల్లి తహశీల్దార్



**నాంపల్లి,మార్చి,22(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను నాంపల్లి మండల తహశీల్దార్ గూగులోత్ దేవా సింగ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు మంజూరైన 86 చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేదింటి ఆడబిడ్డలకు వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, నాంపల్లి మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, మాజీ సర్పంచ్లు అంగిరేకుల పాండు, మంజుల నారాయణరెడ్డి, కొండల్ యాదవ్, మరియు స్థానికులు బిరుదొజు ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ యూత్ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం



**ఆలేరు, మార్చి 22(ప్రజాజ్యోతి):** శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడి తలపెట్టిన బీఆర్ఎస్ యువజన నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్లే అని బీఆర్ఎస్ యువజన నాయకుడు రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అలేరులో పలువురు యువనేతలను పోలీసులు తెల్లవారుజామున వారి ఇళ్లలో ప్రవేశించి అరెస్ట్ చేయడం తీవ్ర నిరసనకు గురైంది. ప్రజాస్వామ్యంలో ప్రతిఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో స్పష్టంగా పేర్కొనగా, ఆ హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోందని వారు మండిపడ్డారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు మాట్లాడే హక్కు లేదు, ప్రజలకు నిరసన తెలిపే స్వేచ్ఛ లేదు. ఇదేనా ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని యువజన నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎస్పి శరత్ చంద్ర పవార్







**హాలియా,మార్చి22(ప్రజా జ్యోతి)** పదవ తరగతి వార్షిక పరీక్షలు రెండవ రోజు హిందీ ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.శనివారం హాలియా మున్సిపాలిటీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని తరగతి గదులను పరిశీలించారు.పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన సౌకర్యాలు,పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను ఎంఈఓ,చీఫ్ సూపర్ డెంట్ లను అడిగి తెలుసుకున్నారు.పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరం,మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు.పరీక్ష గదిలో నిరంతర విద్యుత్ సరఫరా తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు సెల్ ఫోన్ ను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పరీక్షలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని భద్రతను కట్టుదిట్టంగా నిర్వహించాలని,ఎట్టి పరిస్థితుల్లో ఇతరులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించవద్దని పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్థానిక పోలీసులను ఆదేశించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు,మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి లు ఉన్నారు.

# కొలనుపాకలో ప్రభుత్వ భూమి పరిశీలన చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

**- ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్న గోద శ్రీరాములు**




**ఆలేరు, మార్చి 22(ప్రజా జ్యోతి):** ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ సమీపంలోని సర్వే నంబర్ 8 లోని రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలకు ఇంటి స్థలాలు కల్పించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పోరాటానికి సహకరించాలన్నారు. పేదలకు పట్టాలు మంజూరు చేయాలని, కాంట్రాక్ట్ %ు% కార్పొరేట్ లాభాలకే పరిమితమైన ప్రభుత్వ విధానాలను విరమించాలని డిమాండ్ చేశారు. పేదలు ఇళ్లకు స్థలాలు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఇంటి స్థలాలను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ విషయాన్ని ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్లా ఐలయ్య దృష్టికి తీసుకెళ్లినట్లు గోదా శ్రీరాములు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య, తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల స్థలాలు కేటాయించి, గృహ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాస్టిన్ సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక



**మునగాల మార్చి 22 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర మాస్టిన్ సంఘం హక్కుల సాధన కోసం రాష్ట్ర కమిటీని శనివారం స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో ఎన్నుకున్నట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేల్లి నరసయ్య తెలిపారు. మాస్టిన్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పొన్నాల అంజి, రాష్ట్ర కార్యదర్శిగా ఇటికాల మధు, రాష్ట్ర అధికార ప్రతినిధిగా నాగెల్లి రాములు, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నాగిల్లి రాజు, కోశాధికారిగా నాగేల్లి గోపి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి బత్తిని సతీష్, ప్రచార కార్యదర్శిగా నాగెల్లి చిరంజీవి, రాష్ట్ర ముఖ్య నాయకులుగా నాగేల్లి పార్థ సారధి, పొన్నాల ప్రవీణ్ లను రాష్ట్ర కమిటీలకు తీసుకున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగెల్లి నరసయ్య తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పొన్నాల అంజి మాట్లాడుతూ, మాస్టిన్ సంఘం అభివృద్ధి కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, గ్రామాలలో ఉన్న మాస్టిన్ సోదరుల సమస్యల కోసం పోరాడి హక్కుల సాధన కోసం కృషి చేస్తానని అన్నారు. సమస్యలో భాగంగా మొదటిగా మన కులం సర్టిఫికెట్ కోసం ఆర్డీవో దగ్గర నుంచి కాకుండా నేరుగా మండల ఎమ్మార్వో కార్యాలయంలోనే కులం సర్టిఫికెట్ జారీ చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల అధ్యక్షులు దర్శనం గోపి, మండల ఉపాధ్యక్షులు దర్శనం వెంకన్న ముఖ్య నాయకులు మాస్టిన్ సోదరీ, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో కుంటుపడిన గ్రామాల అభివృద్ధి




**- సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**

**ఆలేరు, మార్చి 22 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల అభివృద్ధి గుంటుపడిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల అభివృద్ధి పూర్తిగా కుంటు పడి పోయిందని తెలిపారు. పారిశుద్ధ్యం పూర్తిగా దెబ్బతిన్నదని, వీధి లైట్లు, పరిశుభ్రత లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలలో కుక్కలు, కోతుల బెడద పెరిగి, ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.పటేల్‌గూడెం, శ్రీనివాసపురం గ్రామాల్లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, గ్రామ పంచాయతీ నుండి మిషన్ భగీరథ ద్వారా సరఫరా కావాల్సిన త్రాగునీరు అందకుండా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు లేకపోవడం వల్ల గ్రామాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందని, తక్షణమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కల్లూరి మల్లేశం కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు జూకంటి పౌలు, నల్ల మాస తులసయ్య, మండల కమిటీ సభ్యులు మిట్ట శంకరయ్య, అందే అంజయ్య చౌడబోయిన యాదగిరి తదితరులు ఉన్నారు

# రెండో రోజు పది పరీక్ష ప్రశాంతం

**ఆలేరు, మార్చి 22(ప్రజాజ్యోతి):** ఆలేరు పట్టణంలోని మూడు సెంటర్ లో జరుగుతున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. రెండవ రోజు జరిగిన హిందీ పరీక్షకు విద్యార్థులు ఒక్కరు మినహా అందరూ హాజరయ్యారు. మూడు ప్రధాన పరీక్షా కేంద్రాలలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 మందికి 200, జెఎంజె హైస్కూల్ లో 185 మందికి 184 మంది, శ్రీ రామకృష్ణ హైస్కూల్ లో 199 మందికి 1999 మంది హాజరయ్యారు.మొత్తం 584 మంది విద్యార్థుల్లో 583 మంది హాజరు కాగా, హాజరు శాతం 99.8% గా నమోదైంది. రెండో రోజు జరిగిన పరీక్షలను అడిషనల్ కలెక్టర్ కలెక్టర్  వీరారెడ్డి జె.ఎం.జె. పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, ఏర్పాట్లను సమీక్షించారు.పరీక్షలన్నీ ప్రశాంతంగా, నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయని మండల విద్యాధికారి శ్రీమతి ఎర్ర లక్ష్మీ తెలిపారు.

## సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత ట్యూషన్‌కు సంవత్సరం పూర్తి విద్యార్థులు తల్లిదండ్రులతో సంఘమిత్ర ఫౌండేషన్ సభ్యులు



**ఆలేరు, మార్చి 22(ప్రజాజ్యోతి):** ఆలేరు పట్టణంలోని కొలనుపాక రోడ్డు సమీపంలో ఉన్న సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ సంపత్ అన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ట్యూషన్ కేంద్రానికి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులతో శనివారం ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంపత్  మాట్లాడుతూ, ట్యూషన్‌లో అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరుకావాలని కోరారు. విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరిచేందుకు అవసరమైన పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతి ట్యూషన్‌లో 30 మంది విద్యార్థులు ఉండడం సంతోషకరమని, విద్యార్థులు తమ పాఠశాలలో క్లాస్ ఫస్ట్ రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ అనుభవాలను పంచుకోవాలని, ఉచిత ట్యూషన్ వల్ల పిల్లలు పాఠశాలలో చెప్పిన హోమ్‌వర్కు పూర్తి చేయడంతో పాటు చదవడం, రాయడం, చురుగ్గా ఉండడం వంటి పాజిటివ్ మార్పులు వచ్చాయని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరించిన సంఘమిత్ర సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ కి సన్మానం

**- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నూతన వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు**

**- వ్యవసాయ మార్కెట్ లోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయ కమిటీ**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 22(ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ గా పేరుగాంచిన సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ ను ట్రాఫిక్ కు దూరంగా ప్రజలకు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఏర్పాటు చేసిన ఘనత మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి దే అని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు  అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నూతన వ్యవసాయ మార్కెట్ ఆవరణలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ పాలకవర్గాన్ని ఆలయ కమిటీ సన్మానించింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు ఊరికి దూరం అన్న మార్కెట్ నేడు అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనాలు చేకూరుస్తూ ఫలితాలను అందిస్తుందన్నారు.విశాలమైన స్థలంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ ను ఏర్పాటు చేసిన ఘనత మాజీ సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి దే అన్నారు.విశాలమైన మార్కెట్లో వ్యాపారులు కనకదుర్గమ్మ ఆలయాన్ని నిర్మించుకొని నిత్య పూజలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు.ప్రశాంత వాతావరణంలో రైతులకు,వ్యాపారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మార్కెట్ ను సజావుగా నడుపుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో  వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కెక్కిరేణి శ్రీనివాస్,ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పల సత్యనారాయణ,కార్యదర్శి మిర్యాల కొండల్ రావు,ఉపాధ్యక్షులు టీవీ సాగర్,చల్ల సత్యనారాయణ,కందిమల్ల సత్యనారాయణ,ముప్పారపు బాబురావు,దేవాలయ గౌరవ అధ్యక్షులు మాడుగుల నవీన్ లతో పాటు మార్కెట్ డైరెక్టర్లు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శారాజిపేటలో10 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**- గ్రామంలో పర్యటిస్తున్న ఎన్ ఆర్ ఈ జి స్ బృందం**



**ఆలేరు, మార్చి 22(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న గారి సహకారంతో   ఫండ్ ద్వారా మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులు శనివారం శారాజిపేట గ్రామంలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు  పాల్గొని పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు కంతి నాగరాజు, శారాజిపేట సర్పంచ్ బండ పద్మ, ఎంపీటీసీ మరియు మదర్ డైరీ డైరెక్టర్ బత్తుల నరేందర్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, మాజీ వైస్ ఎంపీపీ బెంజరం రవి గౌడ్ పాల్గొని గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు దూడల అనిత, కంతి రాము, చిలుకు నాగరాజు, కాంద్రాజు శివశంకర్, ఉపాధ్యక్షుడు పెండ్యాల నాగరాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కంతి మధు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రచ్చ ఆంజనేయులు, స్థిరమైన యాకయ్య, పుట్టల మల్లేష్, దూడల వేణు కుమార్ గౌడ్, కాంద్రాజు ఉపేందర్, చిలుకు చంద్రశేఖర్, దూడల అనిల్ కుమార్ గౌడ్, కంతి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు దూడల కళ్యాణ్ గౌడ్, కంతి మహేందర్, గండికోట సంతోష్, ఆలకుంట్ల మురళి సహా పలువురు స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో హాజరై గ్రామ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు.

# 33/11 కేవీ సబ్ స్టేషన్ స్థల పరిశీలన



**నాంపల్లి,మార్చి,22(ప్రజా జ్యోతి):**మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవతో నాంపల్లి మండలంలోని మహమ్మదాపురం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నూతనంగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ భూమిని సర్వేనెంబర్ ఆరులో ఒక ఎకరం స్థలం ప్రభుత్వం కేటాయించింది. ఇట్టి స్థలాన్ని శనివారం స్థానిక ఆర్డీవో శ్రీదేవి, నాంపల్లి తహశీల్దార్ గూగులోత్ దేవా సింగ్ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో సబ్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ,రైతుల పంట పొలాలకు నిరంతరాయం విద్యుత్తు సరఫరా అందుతుందని తెలిపారు. గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న గారి సహాయంతో రోగికిఎల్ఓసి  మంజూరు

**కుమార్ కుటుంబ సభ్యులకు ఎల్ఓసి మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**ఆలేరు, మార్చి 22(ప్రజాజ్యోతి):** ఆలేరు మున్సిపల్ పరిధిలోని 12వ వార్డుకు చెందిన వడ్డేమాన్ కుమార్ భార్య అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి  కుటుంబానికి రూ. ఐదు ఐదు లక్షల రూపాయల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ ఓ సి) మంజూరు చేశారు. శనివారం యాదగిరిగుట్ట లోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాధితులకు పత్రాన్ని అందజేయగా ఈ సందర్భంగా కుటుంబసభ్యులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు  ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కౌన్సిలర్ మల్లెల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# యూనిఫైడ్ కౌన్సిల్ పరీక్షలో జయ విద్యార్థుల హవా




**కోదాడ టౌన్, మార్చి 22 (ప్రజా జ్యోతి):**యూనిఫైడ్ కౌన్సిల్ వారు జాతీయస్థాయిలో నిర్వహించిన నేషనల్ లెవల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ లో జయా ఐఐటి ఒలంపియాడ్ విద్యార్థులు సత్తా చాటారు అని కరస్పాండెంట్ జయా వేణుగోపాల్ తెలిపారు. శనివారం పట్టణంలోని జయా ఐఐటి ఒలంపియాడ్ పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ ఆయన మాట్లాడారు.కోదాడ నుండి 17 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారని తెలిపారు.5వ తరగతి నుండి పి కీర్తి, బి హృతిక్ వర్మ, ఎ రితిక్ రెడ్డి. 6వ తరగతి నుండి డి తేజశ్విణి, ఎస్కె జాహిద్, సి హెచ్ నందు.7వ తరగతి నుండి ఎ జశ్విత, బి వంశిక, కె ఆరాధ్య.8వ తరగతి నుండి నౌహియ ఫిర్దస్ ఖాన్, ఎస్కే ఇంతియాజ్ కె శ్రీచరణ్, ఎస్ కె మిన్హజ్. 9వ తరగతి నుండి పి వికాస్, జి లలితాదిత్య, ఎస్కె అబ్దుల్ ముసావ్విర్.10వ తరగతి నుండి సిహెచ్ అక్షయ్ లు ప్రతిభ కనబరిచారని తెలిపారు. ప్రతిభను కనపరిచిన విద్యార్థిని, విద్యార్థులను కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు. తమ అత్యుత్తమ ప్రోగ్రామ్ ద్వారా ఇటువంటి విజయాలను భవిష్యత్తులో కూడా సాధిస్తామని తెలిపారు. తమపై విశ్వాసాన్ని ఉంచి అన్ని విధాల సహకరిస్తున్న తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

- ధాన్యం కొనుగోలులో ఉమ్మడి జిల్లాలోనే ముందంజ
- పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి
- వ్యవసాయ సహకార సంఘం అర్థ వార్షిక సర్వసభ్య సమావేశం



**భూదాన్ పోచంపల్లి, మార్చి 22(ప్రజాజ్యోతి)** ధాన్యం కొనుగోలులో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో శనివారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్థ వార్షిక సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా అర్ద వార్షిక బడ్జెట్ ప్రణాళికను వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి చదివి రైతుల సమక్షంలో వినిపించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కొరకు సహకార సంఘం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలులోనే ఉమ్మడి జిల్లాలోనే పోచంపల్లి సహకార సంఘం ముందుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుక్క ధనయ్య డైరెక్టర్లు మద్ది చంద్రారెడ్డి నల్ల కృష్ణమ్మ రామసాని చంద్రశేఖర్ రెడ్డి సిద్దగోని రాజమల్లేష్ గౌడ్ మైల గణేష్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి కూసుకుంట్ల అలివేలు మంగ ఎడ్ల సహదేవ్ కంబాలపల్లి సత్తయ్య గుర్రం నర్సిరెడ్డి సీఈఓ బాల్ రెడ్డి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డీసీపీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎంజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శి లు ఎండీ ఇంతియాజ్ ఎండీ ఇస్తియాక్



**భువనగిరి,మార్చ్ 22(ప్రజాజ్యోతి)**యాదాద్రి భువనగిరి జిల్లా కు నూతనంగా విచ్చేసిన డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ,జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్,ప్రధాన కార్యదర్శి ఎండీ ఇస్తియాక్ అహ్మద్ ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ లో జర్నలిస్ట్ లతో పాటు ప్రజల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని కోరారు.

# ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-వచ్చిన దరఖాస్తులు తిరిగి రాకుండా సమస్యను పరిష్కరించాలి**
**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ మార్చి 22(ప్రజాజ్యోతి ప్రతినిధి):** వయోవృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా అధికారులు, ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన వయోవృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో ఆమె (74) మంది దివ్యాంగుల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. ఈ దరఖాస్తులలో గతంలో జారీచేసిన సదరం సర్టిఫికెట్లను ప్రీ అసెస్మెంట్ చేయించాలని, పెన్షన్లు మంజూరు చేయాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని దివ్యాంగులు దరఖాస్తులు చేసుకోగా, వయోవృద్ధులు తమ పిల్లల నుండి పోషణ భత్యం ఇప్పించాలని, తల్లిదండ్రులను చూసే విధంగా ఇదివరకు ఇచ్చిన ఉత్తర్వులు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తులు సమర్పించారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రజావాని ద్వారా వచ్చిన దరఖాస్తులు తిరిగి రాకుండా సమస్యను పరిష్కరించాలని చెప్పారు. కొంతమంది ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని, వారికి సమయం పడుతుందన్న విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. దివ్యాంగులు తప్పనిసరిగా ప్రతినెలా పింఛన్ తీసుకోవాలని, 3 నెలలకు మించి పెన్షన్ తీసుకునేందుకు రాకపోతే పెన్షన్ ఆగిపోతుందని, పెన్షన్ పొందుతున్న వ్యక్తి జీవించి ఉన్నట్లు నిర్ధారణ అవసరమని, అందువల్ల తప్పనిసరిగా పెన్షన్ తీసుకోవాలని కోరారు. జిల్లా అధికారులు, ఆర్డీవోలు దరఖాస్తు పై స్పెషల్ గ్రీవెన్స్ అని రాస్తే త్వరగా పరిష్కారం చేయాలని అన్నారు. ఆర్డీవోలు కిందిస్థాయిలో తహసిల్దార్ కు సైతం అలాంటి ఆదేశాలు జారీ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా అధికారులు ఈ ప్రజావాణి కి హాజరయ్యారు.



# పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎస్పీ శరత్ చంద్ర పవర్



**నల్గొండ మార్చి 22(ప్రజాజ్యోతి ప్రతినిధి):** పదో తరగతి పరీక్షల లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హాలియ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ కేంద్రంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, శనివారం పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలు అన్నింటిని ఎంఈఓ, చీఫ్ సూపరింటిండెంట్ ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ స్థానిక పోలీసులతో మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద భద్రతను పకడ్బందీగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితులలో ఇతరులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించవద్దని, పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు అనుమతి లేదని చెప్పారు. పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని, పోలీస్ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పరీక్షలు సవ్యంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మిరియాల గూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మిర్యాలగూడ డి ఎస్ పి తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# మత సామరస్యానికి ఇఫ్తార్ విందులు దోహదపడతాయి

**తుంగతుర్తి, మార్చి 22, (ప్రజా జ్యోతి):**హిందూ ముస్లింల మతసామరస్యతకు ప్రతీకగా ఇఫ్తార్ విందులు దోహదపడతాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ కాంగ్రెస్ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు అన్నారు. శనివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో గ్రామానికి చెందిన కుంచాల శ్రీనివాస్ రెడ్డి ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడారు. రంజాన్ మాసంముస్లింలకు ఎంతో పవిత్రమైనదని, ఎంతో నిష్టతో నెలంతా దీక్షలు చేస్తారని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో జరిగే ఇఫ్తార్ విందులు ప్రజల మధ్య సోదరభావం, ఆత్మీయ సహృద్భావాలను పరిమళింపజేస్తాయని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో విశ్వశాంతికి ఆ అల్లాహ్ ను ప్రార్థించడం జరుగుతుందని, పవిత్రమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య కార్యమని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ... కులాలకు మతాలకు రంజాన్ ప్రతీక అని అన్నారు. పవిత్ర దైవారాధనకు, ధార్మిక చింతనకు, దైవభక్తికి క్రమశిక్షణకు, దాతృత్వానికి రంజాన్ మాసం ఆలవాలం అన్నారు. మనిషి సక్రమమైన మార్గంలో నడవడానికి.. రంజాన్ ఉపవాసాలు ఉపకరిస్తాయన్నారు. సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం



వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ దైవం అనుసరించిన మార్గంలో నడవాలన్నారు. ఈ సందర్భంగా దుబాయ్ పారిశ్రామికవేత్త అయిన అబ్దుల్ బారి వారి తల్లిదండ్రులైన అబ్దుల్ నబీ రజియా బేగం జ్ఞాపకార్థం ముస్లింలకు రంజాన్ ప్యాకేజీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సిద్ధిక్ భాష,గ్రామ మాజీ సర్పంచ్ మిట్ట గడుపుల అనూక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, అజం, జానీ,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్లిష్టమైన, అరుదైన శస్త్ర చికిత్స తో ప్రాణం నిలిపిన

# అంజిరెడ్డి రివర్ ఆసుపత్రి డాక్టర్లు



**మిర్యాలగూడ, మార్చి 22,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణానికి చెందిన అంజిరెడ్డి రివర్ ఆసుపత్రి వైద్యులు క్లిష్టమైన అరుదైన శస్త్ర చికిత్స చేసి వ్యక్తిప్రాణాలు నిలిపారు.వేములపల్లి మండలం మొల్కపట్నం కు చెందిన వెంకన్న మూడు రోజులుగా తీవ్రమైన కడుపునొప్పి, పసరుతో కూడిన వాంతులతో బాధపడుతూవిషమ పరిస్థితుల్లోమిర్యాలగూడలో ఒక ఆసుపత్రికి వెళ్లగా వారు పెద్ద ఆసుపత్రికి వెళ్లాల్సిం దిగా సూచించా రు.వారు పట్టణంలో డాక్టర్ అంజిరెడ్డి రివర్ ఆసుపత్రికి రావడం జరిగింది.తక్షణమే వైద్య బృందం స్పందించి, చిన్న పేగు చెడిపోయినట్లుగా గుర్తించి, అత్యవసర శస్త్ర చికిత్సా చేయాల్సింది గా సూచించారు. ప్రముఖ గ్యాస్ట్రో, లాప్రోస్కోపిక్ సర్జన్ డా. లోకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైద్య బృందం సుమారగా మూడు గంటలు శ్రమించి అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించారు. అనంతరం డా. లోకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పూర్తిగా చెడిపోయిన చిన్న పేగును 50 సెంటీమీటర్స్ వరకు తొలగించి స్తోమ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం అతను ఐసియూ లో రికవరీలో ఉన్నారని చెప్పారు. ఆసుపత్రి ప్రారంభించిన అనతికాలం లోనే ఇలాంటి పెద్ద శస్త్ర చికిత్సాలుచేస్తూ, అందరికి అత్యవసర వైద్యసేవలు అందిస్తున్నామనితెలిపారు విషమ పరిస్థితుల్లో వచ్చిన వెంకన్నకు ఊపిరి పోసిన వైద్య బృందానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.




# కాంగ్రెస్ హయాంలో గ్రామాల అభివృద్ధికి కృషి

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చర్క శ్రీను



**నిడమానూరు,మార్చి 22(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధికి కృషి చేసిందని సోమవారిగూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చర్క శ్రీను అన్నారు.అదేవిధంగా గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చర్క శ్రీను మాట్లాడుతూ నిడమనూరు మండల కేంద్రంలోని సోమవారిగూడెంలో రూ.05 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చర్క శ్రీను శనివారం శంకుస్థాపన చేశారు .సిసి రోడ్డు నిర్మాణ పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఎన్ ఆర్ జీ యస్ నిధులు మంజూరు చేస్తూ సిసి రోడ్డు నిర్మాణం చేపడుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,జయపాల్ రెడ్డి,అంజయ్య ,బస్సప్ప, సింగం నాగయ్య, పల్లె బోయిన రామలింగయ్య, కొండేటి శంకర్, నర్సింగ్ శివ,తదితరులు,పాల్గొన్నారు.

# గంజాయి వికయిస్తున్న ఇద్దరు అరెస్టు

**చిట్యాల మార్చి 22(ప్రజా జ్యోతి)** అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న ఉత్తరప్రదేశ్ కు చెందిన ఇద్దరు నిందితులను చిట్యాల పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి శివరాం రెడ్డి మీడియా సమావేశంలో గంజాయి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కి చెందిన కమలేష్ పాల్, నిర్భయ సింగ్ యాదాద్రి జిల్లా రామన్నపేట పట్టణంలో నివాసం ఉంటూ ఐస్ క్రీములు అమ్మేవారు. జల్సాలకు అలవాటు పడి డబ్బులు సరిపోకపోవడంతో గంజాయి విక్రయించి అధిక డబ్బులు సంపాదించాలని ఆశతో ఉత్తరప్రదేశ్ కు చెందిన పంకజ్ అనే వ్యక్తి నుండి 37 వేల రూపాయల విలువగల 1.5కేజీ గంజాయిని కొనుగోలు చేసి చుట్టుపక్కల కాలేజీ విద్యార్థులకు లారీ డ్రైవర్లకు అమ్మడానికి నిర్ణయించుకున్నారు. గంజాయి విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారంతో చిట్యాల ఎస్ఐ ఎన్ ధర్మ తన సిబ్బందితో భువనగిరి రోడ్డు లోని పంజాబీ దాబా వద్ద అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులని పట్టుబడి చేసి విచారించగా గంజాయి విక్రయిస్తున్నట్టు నేరం అంగీకరించడంతో వారిని అదుపులోకి తీసుకొని గంజాయి, చేసుకొవడం జరిగింది. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాలతో గంజాయి మాదకద్రవ్యాలపై ప్రత్యేక నిఘా పెట్టి తనిఖీలు నిర్వహిస్తున్నామని యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని గంజాయి మాదకద్రవ్యాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే డయల్ 100, డయల్ 8712670266 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. డిఎస్పి కొలను శివరాం రెడ్డి పర్యవేక్షణలో నార్కట్పల్లి సిఐ కె.నాగరాజు ఆధ్వర్యంలో కేసును చేదించిన ఎస్ ఐ ఎన్.ధర్మ, హెడ్ కానిస్టేబుల్ లు పాషా, మధు, మల్లేష్, కానిస్టేబుల్ లు కలీం, నాగరాజు, గణేష్ లని ఎస్పీ అభినందించారు.




## భగత్ సింగ్ వర్ధంతి సభ కరపత్రాలు ఆవిష్కరణ




**భూదాన్ పోచంపల్లి, మార్చి 22 (ప్రజాజ్యోతి)** పట్టణ కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఈ నెల 29న నిర్వహించే భగత్ సింగ్ వర్ధంతి సభ కరపత్రాలు పోస్టర్లను నేతాజీ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమార్ సిద్దేశ్వర్ ప్రవీణ్ లు మాట్లాడుతూ పి.డి.ఎస్.యూ, పి.వై.ఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మార్చ్ 23 నుండి 30 వరకు రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో కాగడాలు కొవ్వొత్తులతో ప్రదర్శనలు, గ్రూప్, కార్నర్ మీటింగ్ లు, సభలు నిర్వహించాలని నిర్ణయించారు. యువతరం పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. భగత్ సింగ్, రాజగురు, సుఖ దేవ్ ఇచ్చిన స్ఫూర్తితో పోరాడాలని యువతరానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్. జిల్లా కోశాధికారి పగడాల శివ, జిల్లా నాయకులు ఎలగందుల సిద్ధులు, పోతగాళ్ల నర్సింహ, గోరుకంటి ముత్యాలు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## 4వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి




**భూదాన్ పోచంపల్లి, మార్చి 22 (ప్రజాజ్యోతి)**పట్టణ కేంద్రంలోని నాలుగో వార్డ్ లో గల ఇంద్రనగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ నిర్మాణం చేపట్టాలని పోచంపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం ఓపెన్ డ్రైనేజీ గా ఉన్న డ్రైనేజీని అండర్ గ్రౌండ్ నిర్మాణం చేపడతామని మరమ్మత్తుల కోసం తోవి వదిలేయడం వల్ల దుర్వాసన రావడం వల్ల కాలనీవాసులు ఇబ్బంది పడుతూ దుర్వాసన వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషనర్ వెంటనే సానుకూలంగా స్పందించి సోమవారం రోజున సమస్యను పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య వడ్డేపల్లి యాదగిరి షాహిద్ అలీ పొదగాల అనసూయ సాయి సంపత్ సుధాకర్ నారి రాజు నల్ల బాలయ్య మూటపురం లక్ష్మి పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలి:చికిలం మెట్ల అశోక్



**చిట్యాల మార్చి 22 (ప్రజా జ్యోతి)** షెడ్యూల్డ్ కులాలకు వర్తించే అన్ని సౌకర్యాలను నాయీ బ్రాహ్మణులకు వర్తింపజెసి అన్ని విధాలుగా నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చికిలం మెట్ల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నాయి బ్రాహ్మణ సేవా సంఘం చిట్యాల పట్టణ , మండల అధ్యక్షులు అంశాల శ్రవణ్ కుమార్ అమ రోజు వెంకటేశం ఆధ్వర్యంలో పట్టణ కమిటీ సమావేశం నిర్వహించిన అనంతరం తహసిల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తరతరాల నుండి కుల వృత్తులను నమ్ముకుని జీవిస్తున్న నాయి బ్రాహ్మణుల పొట్టలు కొట్టే విధంగా కార్పొరేట్ క్షవర శాలులకు రాష్ట్రం అనుమతి ఇవ్వద్దని మా వృత్తి రక్షణకు పేటెంట్ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.అర్హులైన నాయి బ్రాహ్మణులకు 50 ఏండ్లకే ఆసరా పింఛన్లు ఇవ్వాలని, అర్హులైన నాయి బ్రాహ్మణులందరికీ ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం చిట్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి అమ రోజు శ్రీరాములు, అమ రోజు వెంకన్న, వావిళ్ళ కృష్ణయ్య, జంపాల వెంకన్న, చికిలం మెట్ల సత్తయ్య, చికిలం మెట్ల పాపయ్య చెన్నారపు నరసింహ, అమ రోజు కృష్ణ , మునుగోటి మహేష్ , అమరోజు మధుసూదన్, చికిలం మెట్ల సైదులు, వేముల మచ్చగిరి, అక్కినపల్లి సురేష్ అనీలు గిరి వెంకటయ్య శేఖర్ మహా లింగం మల్లేష్ అమరోజు సురేష్, చికిలం మెట్ల యాదయ్య , గడ్డం రాములు, కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి ఈద్గాలో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి,మార్చ్ 22(ప్రజాజ్యోతి)**భువనగిరి పట్టణంలోని ఈద్గాలో కొబ్బరికాయ కొట్టి 10లక్షల రూపాయలతో నూతన పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భువనగిరి పట్టణ మైనార్టీ నాయకుల కోరిక మేరకుఈద్గా లో స్టోర్ రూమ్, మరియు వజు ఖానా కొరకు పనులు ప్రారంభం చేయడం జరిగిందని రంజాన్ పండుగ వరకు పనులు కంప్లీట్ అవుతాయని అన్నారు. అలాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు.ప్రభుత్వం అందించే యువ వికాసం లో వ్యక్తిగత రుణాలు అందజేస్తున్నామని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువత రుణాల కొరకు ఆన్లైన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఏపూరి సోమన్న ఆర్థిక సహాయం.



**నాగారం మార్చి 22 ప్రజా జ్యోతి.**నాగారం మండల కేంద్రానికి చెందిన దున్నపోతుల వెంకన్న ఇటీవలే మృతి చెందగా ప్రజా యుద్ధ నౌక డా.ఏపూరి సోమన్న శనివారం మృతుని కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట లక్ష డప్పుల కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు చిప్పలపెల్లి మల్లేష్ మచ్చ నర్సయ్య కందుకూరి రవి వేముల నాగరాజు గుడిపాటి కోటేష్ వంగూరి నరేష్ వేంపటి మధు తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**చౌటుప్పల్ మార్చి 22 ( ప్రజా జ్యోతి )** పంతంగి గ్రామానికి చెందిన రొడ్డ మధు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు శాగా చంద్ర శేఖర్ రెడ్డి శనివారం రొడ్డ మధు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో చినికుని మల్లేష్, బోయ యాదయ్య,పాలకూర్ల జంగయ్య అంతటి వేణు బాతరాజు యాదయ్య, తూర్పుంటి రవి,మార్గం వెంకటేష్, బండ శేఖర్, బాతరాజు వెంకటేష్, సిద్ధగోని సంతోష్, బొమ్మల రాజు, పల్లె వెంకటేష్, తూర్పుంటి వంశీ,బాతరాజు సాయి పాల్గొన్నారు

## వికలాంగుల ఆర్థిక పునరావాస పథక ఇంటర్వ్యూ



**తుర్కపల్లి మండలం, మార్చి 22( ప్రజాజ్యోతి)** తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వికలాంగుల ఆర్థిక పునరావాస పథకంపై ఇంటర్వ్యూలను నిర్వహించినట్లు ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి వికలాంగుల పునరావాస పథకం కింద 50వేల రూపాయల ఒక్క యూనిట్ కు 31 మంది వికలాంగులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. శనివారం 20 మంది ఇంటర్వ్యూకు హాజరైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ స్వరాజ్యం, ఏపిఎం యాదగిరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ నజీమునిస, సూపర్వైజర్లు రమణకుమారి, అండాలు, తదితరులు పాల్గొన్నారు

# జమిలి ఎలక్షన్ల తో దేశం మరింత అభివృద్ధి

**తుర్కపల్లి మండలం మార్చి22( ప్రజా జ్యోతి)** జెమిలి ఎలక్షన్ తో దేశం మరింత అభివృద్ధి పదంలో ముందుకు వెళుతుందని బీజెపి జిల్లా కార్యదర్శి వేముల నరేష్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక నిర్వహించాలని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పంతో ఉన్నారని, ఇట్టి విషయమై దేశం మొత్తం చర్చ జరగాలని సమావేశాలను నిర్వహించాలని, ప్రతి బూత్ లో ఒక దేశం ఒకే ఎన్నిక పై అన్ని వర్గాల ప్రజలతో చర్చించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు శత్రు నాయక్, ఒకే దేశం ఒకే ఎన్నిక కన్వీనర్ ఆకుల సైదులు, కో కన్వీనర్ భీమారం కనకయ్య, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, మాజీ మండలాధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శిలు జక్కుల వెంకటేష్,




ఏడుముల ఆంజనేయులు ,బోళ్ళ నరసింహ యాదవ్, మేకల పాండు, ఆకుల భాస్కర్, శంకర్ నాయక్, కానుగంటి భాస్కర్ ,గుండెబోయిన మల్లయ్య, చాంద్ పాషా, శ్రీకాంత్ నాయక్, రమేష్ నాయక్, నాగరాజు, గోనె కృష్ణ, ఆకుల శ్రీను, జహంగీర్, భోగి కర్ శ్రీను, బచ్చలి గోపి, రాహుల శేఖర్, మోహన్ నాయక్ ,డొంకన ప్రభాకర్, నరేష్, నీలం మధు, పాల్గొన్నారు

# చిట్యాల మండలంలో బర్డ్ ఫ్లూ కేసులు

**- రెండు లక్షల కోళ్ళని చంపి పూడ్చిన అధికారులు**



**చిట్యాల మార్చి 22 (ప్రజాజ్యోతి)** చిట్యాల మండలం ఏపూర్ పంచాయతీ పరిధిలోని వివిఎస్ ఆర్ పౌల్ట్రీ లేయర్ ఫామ్ లో కొద్దిరోజుల క్రితం కోళ్లు చనిపోవడంతో వెటర్నరీ అధికారులు వాటి నమూనాలను పి బి ఆర్ ఐ కి పంపగా పాజిటివ్ రావడంతో జిల్లా వెటర్నరీ అధికారి రమేష్ ఆధ్వర్యంలో దాదాపు 2 లక్షల కోళ్లను చంపేసి గొయ్యి తీసి వాటిని పాతిపెట్టారు. ఫాంలోని కోడిగుడ్లను, కోళ్లకు సంబంధించిన వ్యర్థాలనీ సైతం పూడ్చిపెట్టారు. కోళ్ల ఫాంలో ఉన్న దాణాను సీజ్ చేశారు. కోల్లకి మత్తు పదార్థాన్ని నీళ్లలో కలిపిన అనంతరం వ్యాధి సోకిన కోళ్లను చంపి 10 అంగుళాలు పూడిక తీసి పూడ్చి పెట్టడం జరిగిందని, ఫామ్ ను పదిహేను రోజులకు ఒకసారి శానిటైజ్ చేయించాలని, మూడు నెలల పాటు కోళ్లను పెంచవద్దని కోళ్లఫాం యాజమానులకు సూచించడం జరిగిందని జిల్లా వెటర్నరీ అధికారి రమేష్ తెలిపారు.కోళ్ల ఫారం నుండి ఒక కిలోమీటర్ పరిధి వరకు శానిటేషన్ సూచనలు చేశామని చుట్టుపక్కల ప్రజానివాసాలు లేనందున ఎలాంటి సమస్య లేదని తెలిపారు. జేడి వెంట వెటర్నరీ వైద్యులు డా అభినవ్ డా అమరేందర్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఏఐఎస్ఎఫ్ నాయకుల అరెస్ట్ అక్రమం

**- ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి సిహెచ్ సీతారాం**

**మునగాల, మార్చి22 (ప్రజా జ్యోతి):–**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో రాష్ట్ర విద్యారంగానికి 30% నిధులు కేటాయించాల్సి ఉండగా, కేవలం అత్యల్పంగా 7.5% నిధులు మాత్రమే కేటాయించి చేతులు జరుపుకోవాలని చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శనివారంచలో అసెంబ్లీ కార్యక్రమానికి సిద్ధమవుతున్న స్థానిక ఏఐఎస్ఎఫ్ నాయకులు ముందస్తుగా అరెస్టు చేయడానికి ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి సిహెచ్ సీతారామ్ తీవ్రంగా ఖండించారు, శనివారం మండల కేంద్రంలోని స్థానిక ఏఐఎస్ఎఫ్ నాయకుల్ని చలో అసెంబ్లీ కార్యక్రమానికి తరలి వెళ్తున్నారన సమాచారంతో స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్, ట్రైనీ ఎస్సై గోపాల్ రెడ్డి తన సిబ్బందితో ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించగా, స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఏఐఎస్ఎఫ్ నాయకులకు సీతారాం సంఘీభావం తెలియజేసిన అనంతరం మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్న చేతలు మాత్రం గడపకూడా దాటడం లేదని, ఊకదంపుడు ఉచిత ఉపన్యాసాలు తప్ప రాష్ట్ర విద్యార్థి లోకానికి ఒరిగిందేమీ లేదన్నారు,రాష్ట్ర విద్యారంగానికి అతి తక్కువ నిధులు కేటాయించి ఏ రకంగా కార్పొరేట్ స్థాయి




విద్యను పేద విద్యార్థులకు అందిస్తారని వారు ప్రభుత్వాన్ని నిలదీశారు, విద్యార్థి ఉద్యమాలన్న,ప్రజా పోరాటాలు అన్నా రేవంత్ రెడ్డికి భయమని అందుకే రేవంత్ రెడ్డి ఉద్యమాలకు సిద్ధమవుతున్న విద్యార్థులను ముందస్తుగానే పోలీసులని ఉపయోగించి అరెస్టు చేస్తున్నారని, అయినా విద్యార్థి ఉద్యమాలను ఏ పోలీసులు లాఠీలు అరెస్టులు కేసులు భయపెట్టలేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గోరి కట్టేది విద్యార్థులే అని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు, అరెస్ట్ అయిన వారిలో

# సంధ్య సారీస్ అండ్ మ్యాచింగ్ సెంటర్ ప్రారంభం

**- నమ్మకమైన సేవలతో వినియోగదారుల మన్ననలు పొందాలి**

**- వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 22(ప్రజాజ్యోతి):**నాణ్యమైన వస్తువులను విక్రయిస్తూ నమ్మకమైన సేవలతో వినియోగదారుల మన్ననలు పొందాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు.సాయంత్రం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 9వ వార్డు కాసరబాద్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సంధ్య మ్యాచింగ్ అండ్ శారీ సెంటర్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు .ప్రస్తుతం ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందాలంటే నాణ్యత ముఖ్యమని నాణ్యమైన వస్తువులను విక్రయించగలిగితే వినియోగదారుల నమ్మకాన్ని పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ,దుకాణ నిర్వాహకురాలు సంధ్య, కాంగ్రెస్ నాయకులు అబ్బాస్, రెబల్ శ్రీనివాస్, పిడమర్తి ప్రసాద్, పిడమర్తి శంకర్, సైదులు, రవీందర్, విజయ్, హరికృష్ణ తదితరులు ఉన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**- రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

**- మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న సంతోషి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు**








**సూర్యాపేట టౌన్,మార్చి 22(ప్రజాజ్యోతి):**మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని 48వ వార్డులో ఆ వార్డ్ మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న సంతోషి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు.రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, ఈ మాసంలో ముస్లింలు కఠినమైన దీక్షలు చేస్తారని అన్నారు.పవిత్రమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.కులవ ుతాలకు అతీతంగా సూర్యాపేట మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ఏజిపి షఫీవుల్లా, నాయకులు వెంకన్న నాయక్, నేరెళ్ల మధు, జ్యోతి కరుణాకర్,వల్దాస్ దేవేందర్,తండు శ్రీనివాస్, ఫారూఖ్, దండ అరవింద్ రెడ్డి,సాజిద్ ఖాన్,యాట వెంకన్న,వీర్ల వాసు,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రామన్నపేటకు సిపిఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాక.




**రామన్నపేట మార్చి 22 ప్రజా జ్యోతి.**రామన్నపేట మండల సమగ్ర అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్య పాదయాత్రను ప్రారంభించడానికి ఈనెల 23న మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి సిపిఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆయనతోపాటు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి రానున్నారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. శనివారం మండల కేంద్రంలో వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 23న ప్రారంభమవుతున్న ప్రజా చైతన్య పాదయాత్ర మండలంలోని 24 గ్రామాలలో ఆరు రోజులపాటు గ్రామ గ్రామం తిరుగుతూ 132 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి, ఆ పాదయాత్రలో ప్రజా సమస్యలను తెలుసుకొని, వాటిని అధ్యయనం చేసి ఈనెల 28న తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, తహసిల్దార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేస్తామని వారు తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి సిపిఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మహమ్మద్ జహంగీర్, ఇతర నాయకులు హాజరుకానున్నారని వారు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పాదయాత్రకు స్వాగతం పలికి పాదయాత్ర బృందం సభ్యులకు తమ సమస్యలను వివరించాలని సూచించారు.

# ఇంద్రపాలనగరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని పిహెచ్సి గా మార్చి 24 గంటల వైద్య సదుపాయం అందించాలి



**రామన్నపేట మార్చి 22 ప్రజా జ్యోతి.**ఇంద్రపాల నగరంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో కరపత్రాన్ని విడుదల చేసినమండల నాయకులు మీర్ ఖాజా అలీ మాట్లాడుతూ ఇంద్రపాలనగరం మండలంలో నే పెద్ద గ్రామపంచాయతీగా ఉంది ఇక్కడ అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయి గ్రామంలో ప్రస్తుత ఆరోగ్య ఉపకేంద్రంగా ఉన్న దానిని పిహెచ్సిగా మార్చి ఎంబిబిఎస్ డాక్టర్ని నియమించి 24 గంటల వైద్య సదుపాయం అందించాలని మూసి కాలుష్యపు నీటికి ప్రత్యామ్నాయంగా కాలేశ్వరం గోదావరి జలాలతో గ్రామ చెరువును నింపాలని డిమాండ్ చేశారు గ్రామంలో అనేకమంది అర్హులైన వారందరికీ రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు పింఛన్లు ఆత్మీయ భరోసా గృహిణులకు 2500 తో పాటు ఆరు గ్యారంటీలను అమలు చేయాలని అన్నారు , గ్రామంలో 127 ఏండ్ల క్రితం నిర్మించినటువంటి ఆసిఫ్ నహర్ కాలువపై ఉన్నటువంటి బిడ్జి శిథిలావస్థకు చేరుకుంది దాని స్థానంలో నూతన బ్రిడ్జిని నిర్మించాలని చెరువు కాలువపై ఉన్న తూముల స్థానంలో నూతన తూములు నిర్మించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి గన్నెబోయిన శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కొంగరి నరసింహ, నాయకులు కంటేశ్వర్ రమేష్, కొమగోని అశోక్ ,రాధారపు మల్లేశం వెలకుర్తి జానా చారి ,పెండల శేఖర్ , భువనగిరి శ్రీనివాస్ వెలకుర్తి రామాచారి, నాగు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా నిర్వహించాలి

**- తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు**



**మునగాల మార్చి 22 ప్రజా జ్యోతి):-**ఈరోజు మునగాల మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఈ యాసంగి సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణ, విధి విధానాల గురించి తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో గత వానాకాలంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మార్పులు చేర్పులు ఏమైనా ఉన్నా సోమవారం వరకు తుది జాబితా తెలియజేయాలని, వరి కోతలు ఇప్పటికే ప్రారంభమైనందున వేగవంతంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసుకుని, రైతులకు అవగాహన కలిగించి, కొనుగోలు ప్రారంభం చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, రైతులకు నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం పై అవగాహన కలిగించి, తేమ వచ్చిన వెంటనే కాటాలు వేయించి, మిల్లులకు పంపించాలని, రైతు వివరాలు ట్యాబ్లో నమోదు చేసి, రైతులకు త్వరగా మద్దతు ధరతో పాటు బోనస్ కూడా వచ్చేలాగా సెంటర్ నిర్వాహకులు కృషి చేయాలనీ, మునగాల మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ కలిసి విజయవంతం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రమేష్ దీనదయాల్, మండల వ్యవసాయ అధికారి రాజు, మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్, ఐకెపి శాఖ ఏపిఎం నగేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు రేష్మ,భవాని, నాగు, సహకార సంఘాల సీఈవోలు బసవయ్య, సుధాకర్ వారి సిబ్బంది పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కార్మికుల మహా ధర్నా ను జయప్రదం చేయండి

**ధర్నాకు వెళ్లడానికి అనుమతించాలని ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత.**




**మునగాల మార్చి 22 ప్రజా జ్యోతి):-** గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ సంఘం పిలుపు మేరకు ఈ నెల 25న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఇందిరా పార్క్ వద్ద జరుగు మహా ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం జిపి కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ కు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యం లో జరుగు మహా ధర్నాకు పోవుటకు పర్మిషన్ లెటర్ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడు తూ రాష్ట్ర బడ్జెట్ సమావేశ జరుగుతున్న సందర్భంగా గ్రామ పంచాయితీ కార్మిక ులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వేతనాలు పెంచాలని,పెండింగ్ లో ఉన్న వేతనాలను ఇవ్వాలని, జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరీల న్నింటిని కొనసాగించాలని ప్రభుత్వాని ్న కోరినారు ఈ కార్యక్రమంలో జిపి జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, మండల అధ్యక్షులు ఎల్ నాగార్జున, ఎం ఎంకన్న పాల్గొన్నారు.

## మన ఊరు మనబడి కి టీవీ బహుకరణ



**పెన్ పహాడ్, మార్చ్ 22 (ప్రజా జ్యోతి):** మన ఊరు మనబడి కి పూర్వ విద్యార్థుల చేయూత అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు పిండిగ నర్సయ్య, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మామిడి వెంకన్న అన్నారు. శనివారం మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల దోసపహాడ్ ఫ్రెండ్స్ యూత్ (మేముసైతం) సభ్యులు, కొండేటి శ్రీకాంత్ రెడ్డి, జూకూరి సతీష్ జ్ఞాపకార్థం. ఒకటవ,రెండవ,తరగతి విద్యార్థులకు ఐసిటి పాఠాలు బోధించుటకు. 15 వేల రూపాయల టీవీ ని ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నరసయ్య మాట్లాడుతూ దోసపహాడు గ్రామంలోని పూర్వ విద్యార్థులు,యువత, ఉద్యోగస్తులు, గ్రామస్తులు, పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రాయికింది వెంకటేశ్వర్లు, వై వెంకన్న, ఎస్ విప్ల కుమార్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రోశమ్మ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం.

### ఏఐసిసి కార్యదర్శి సర్వోత్తమ్ రెడ్డి



**పెన్ పహాడ్ మార్చి 22 (ప్రజా జ్యోతి):** మృతురాలు కాంగ్రెస్ కార్యకర్త నకిరేకంటి రోశమ్మ . కుటుంబ సభ్యులను ఆదుకుంటామని ఏఐసీసీ కార్యదర్శి రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి. లు తెలిపారు. మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త నకిరేకంటి రోషమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా. శనివారం జరిగిన ఆమె సంతాప ( పెద్దకర్మ) కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిర్విరామంగా కృషి చేస్తుందని వారు తెలిపారు . రోషమ్మ చిత్రపటంపై పూలమాలవేసి వారు సంతాపం వ్యక్తం చేశారు. మృతురాలు కుటుంబ సభ్యులైన నకిరేకంటి పెద్ద బిక్షం. బజార్. వెంకన్న కేకే. శిల్ప. రాములమ్మ. శైలజ ల ను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. రోశమ్మకు సంతాపం తెలిపిన వారిలో మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు. వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అత్తి కేశవులు. మాజీ జెడ్పిటిసి పిన్నాని కోటేశ్వరరావు.కాంగ్రెస్ నాయకులు..దొంగరి వెంకన్న. ముత్తినేని శ్రీనివాస్. బొమ్మకంటి కృష్ణయ్య. మామిడి శ్రీనివాస్. కత్తి రవీందర్.బాదే శ్రీనివాస్. తీగల ఉపేందర్. దేవులపల్లి అంజయ్య. వీరబోయిన చిన్న సైదులు. మున్న లింగయ్య. చెరుకుపల్లి ఉపేందర్. మీసాల ప్రశాంత్ కుమార్.మామిడి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల సామాజిక తనఖీ కార్యక్రమం

### నాంపల్లి మండల అభివృద్ధి అధికారి ఆర్ కే శర్మ



**నాంపల్లి,మార్చి,22( ప్రజాజ్యోతి):**మండలం లోని 32 గ్రామపంచాయతీలలో 2023 నుండి 2024 ఏప్రిల్ వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై గ్రామాల వారిగా మార్చి 14 నుండి 23 ,2025 వరకు ఉపాధి పనులపై సామాజిక తనఖీ కార్యక్రమాలు జరుగుతున్నాయని నాంపల్లి మండలాభివృద్ధి అధికారి ఆర్ కే శర్మ పేర్కొన్నారు. మార్చి 24న మండల పరిషత్ నాంపల్లి కార్యాలయంలో తనఖీ కార్యక్రమాలపై 32 గ్రామాలకు సంబంధించి ఓపెన్ ఫోరం నిర్వహించడం జరుగుతుందన్నారు.జాతీయ ఉపాధి హామీ పనులపై ఓపెన్ ఫోరంలో విచారణ జరుగుతుందని, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది ఓపెన్ ఫోరం లో పాల్గొనలన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల ఏపీఓ గుంటుక వెంకటేశం పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

- దారి పొడుగునా డీజే మోతలు, బాణాసంచా, ఆటపాటలతో హోరెత్తించిన కాంగ్రెస్ కార్యకర్తలు
- ర్యాలీలో పాల్గొన్న పెద్దలు జానారెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్ లు
- సమిష్టిగా కృషిచేసి మిర్యాలగూడ ని అభివృద్ధి చేస్తాం
- ఎమ్మెల్సీ శంకర్ నాయక్





**మిర్యాలగూడ, మార్చి 22,( ప్రజాజ్యోతి ):** మొట్టమొదటిసారిగా ఎమ్మెల్సీగా ఎన్నికై... విజయోత్సవంతో శనివారం మిర్యాలగూడ పట్టణానికి వచ్చిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ కు కాంగ్రెస్ శ్రేణులు భారీ ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పెద్దలు కుందూరు జానారెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) లు వెంట రాగా పట్టణంలోని వై జంక్షన్ నుండి పట్టణంలో భారీ ర్యాలీతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం కు చేరుకున్నారు. అడుగడు గునా గజ మాలలతో, డీజే మొతలతో, బాణాసంచా పేలులతో నృత్యాలు చేస్తూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పెద్దలు జానారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ లో ఎలాంటి గ్రూపు రాజకీయాలు ఉండవని, ఐక్యమత్యంతో ముందుకు పోతామన్నారు. ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు పోతామన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఈ నియోజకవర్గానికి చెందిన శంకర్ నాయక్ ఎమ్మెల్సీగా గెలుపొందడంతో నియోజకవర్గ అభివృద్ధి మరింత సులభతరం అవుతుందన్నారు. అందరూ ఐక్యంగా పనిచేస్తూ రాబోయే రోజుల్లో కూడా పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ సామాన్య కార్యకర్తలను గుర్తించి పదవులు కేటాయించడం కాంగ్రెస్ పార్టీకి సాధ్యమవుతుందన్నారు. తనకు రాజకీయ ఓనమాలు నేర్పిన పెద్దలు జానారెడ్డి అడుగుజాడల్లో సామాన్య కార్యకర్త నుంచి డిసిసి అధ్యక్షుడిగా వివిధ హోదాలలో తాను పనిచేశానన్నారు. తన కష్టాన్ని గుర్తించి అధిష్టానం తనకు ఎమ్మెల్సీగా పదవి కేటాయించడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈ ప్రాంతం వాసిగా మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపీ ఎమ్మెల్యేలతో కలిసి కృషి చేస్తానన్నారు. సామాజిక న్యాయం పాటించటం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఇది గుర్తించి ప్రతి కార్యకర్త ఐకమత్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పనిచేయాలని అన్నారు. తనపట్ల ఆదరణ చూపిన ప్రతి కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, ధీరావత్ స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ





అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, పలు మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు

# గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం



### - బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి

**చౌటుప్పల్ టౌన్, మార్చి 22 ప్రజాజ్యోతి ):** : ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి ఆరోపించారు. వాజపేయి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం చౌటుప్పల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి వాజపేయి చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సమావేశంలో బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రామనగోని శంకర్, కిసాన్ మోర్చ జిల్లా మాజీ అధ్యక్షుడు ముత్యాల భూపాల్‌రెడ్డి, బీజేపీ పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు కడారి కల్పన, కె.అశోక్, నాయకులు సురేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, వనం ధనుంజయ్య, ఆలె చిరంజీవి, వెంకటేశ్, పురుషోత్తం పాల్గొన్నారు.